


# నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 09-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 171 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# నేటిధాత్రి మీద చిందులేశారు..

# "ఏసీబీ "కి పట్టుబడ్డారు!




- లంచాలు తీసుకోవడం లేదని బుకాయించారు..పట్టు బడి తల దించుకున్నారు.
- మేం సుద్ధపూసలమన్నారు.. "నేటిధాత్రి" అంతు చూస్తామన్నారు.
- "ఏసీబీ" కి పట్టుబడి మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు!
- పశ్చాత్తాపం మాత్రం కనిపించడం లేదు.
- కొలువు పోదు.. కేసు నిలవదు!
- జైలు కైనా వెళ్తాం..లంచాలు వదులుకోం!
- ఈ రెండు రోజుల్లో పట్టుబడిన అధికారులపై "నేటిధాత్రి" వార్తలు రాసింది!




- ఈ ఇద్దరు నేటిధాత్రి మీద చిందులు తొక్కిన వాళ్లే!
- నేటిధాత్రి" మీద కేసులు నమోదు చేస్తామని బెదిరించిన వాళ్లే!
- నేటిధాత్రి" అంతు చూస్తామని హెచ్చరించిన వాళ్లే!
- లంచమంటే ఏమిటో తెలియదన్నట్లు బుకాయించిన వాళ్లే!
- లంచం ఎలా ఉంటుందో కూడా తెలియదన్నట్లు ముచ్చట్లు చెప్పిన వాళ్లే!
- యూనియన్ నాయకుల ముందు మీడియా మీద పోరాటం చేయరా!?అని అడిగిన వాళ్లే!
- ఇలాంటి లంచావతారులు ఇతర ఉద్యోగులను మీడియా మీదికి ఉసి గొల్పాలని చుసిన వాళ్లే!
- కన్నీళ్లు పెట్టుకొని సానుభూతి కోసం నటిస్తున్నారు!
- లక్షలకు లక్షలు నవ్వుకుంటూ తీసుకుంటారు!
- కన్నెర్ర చేసి మరి వసూళ్లు చేస్తారు.
- పట్టు పడగానే బిక్క మొహం పెడతారు.
- ఎన్నటికైనా మా కొలువు మాకు రాక తప్పదు!
- పైగా ప్రమోషన్ రాకుండా వుండదు!
- కొలువేమైన పోయేదుందా.. కొంపలు మునిగి పోతాయా!
- పట్టు పడుతున్న ఉద్యోగుల్లో పెరుగుతున్న ధీమా!
- ఏసీబీ కి పట్టు పడడం కామనే..మళ్లీ కొలువు రావడం తథ్యమే!
- అనివార్యమగు దానికి చింతయించాల్సిన అవసరం లేదు!
- ఇది అవినీతి ఉద్యోగుల అసలు నీతి!
- లంచాలు తీసుకోవడం ఆపం..పట్టుకుంటే నాలుగు రోజులు జైలుకు పోతాం!
- ప్రకృతి చికిత్సాలయం అనుకుంటాం!
- జైలు లో నేర్పే యోగ, మెడిటేషన్ల తో మరింత దైర్యం కూడగట్టుకుంటాం!
- ఏ లంచాలతో ఉద్యోగం పోయిందో అదే లంచాలతో కొలువు తెచ్చుకుంటాం.
- రాజకీయ నాయకుల అండదండలు పుష్కళంగా ఉంటాయి.
- పట్టు కోవడం "ఏసిబి" కర్తవ్యం.. క్లిన్ చిట్ తో బైటకు వస్తాం!
- అవినీతి ఉద్యోగుల్లో పెరుగుతున్న దైర్యం..
- ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు సాక్షాత్తు జైలుకుపోయిన అవినీతి అధికారుల మాటలు

హైదరాబాద్, నేటిధాత్రి:

ప్రభుత్వ ఉద్యోగం అనేది ఆశామాషీగా అందరికీ వచ్చేది కాదు. అందు కోసం ఎంతో కష్టపడి వుంటారు. ప్రభుత్వ కొలువు సంపాదించుకుంటే జీవితం స్థిరపడుతుందని అనుకుంటారు. చదవు పూర్తయిన తర్వాత పోటీ పరీక్షల కోసం ఎంతో శ్రమ పడతారు. ఉద్యోగం సంపాదిస్తారు. కాని ఒక్కసారి కొలువులో చేరిన తర్వాత జీవితం స్థిరపడడం అనే మాట కన్నా, తర తరాలు హాయిగా కూర్చొని తినేంత సంపాదించుకోవాలనుకుంటారు. దీన్నే పిల్ల పుట్టక ముందే కుళ్ల కుట్టిపెట్టుకోవడం అంటారు. రేపటి తరం గురించి ఇప్పుడే ఆలోచించడం మొదలు పెడతారు. అవినీతి సంపాదనకు అలవాటు పడతారు. దొరక నంత వరకు దొరలే..కాని దొరికితే మాత్రం దొంగలే!! అయినా సరే పరువు పోయినా సరే...పది మంది చీ అనుకున్నా సరే...ఎవరు ఏమనుకున్నా సరే.. సమాజం చిన్న చూపు చూసినా సరే..లంచగొండి అని ముద్ర వేసినా సరే.. రూపాయి ముందు అన్నీ దిగదుడుపే..అనుకుంటారు. ఎలా సంపాదించామన్నది కాదు. ఎంత సంపాదించామన్నది ముఖ్యం అనుకునే స్థాయికి దిగిజారిపోతున్నారు. ఒకప్పుడు నీతిగా బతకడం గొప్ప అనుకున్నారు. ఇప్పుడు ధనవంతులుగా బతకడమే గొప్పగా భావిస్తున్నారు. జీవితాంతం ఉద్యోగం చేసినా రాని సంపాదన లంచాల రూపంలో నాలుగైదేళ్లలోనే కొంత మంది ఉద్యోగులు సంపాదిస్తున్నారు. కిందిస్థాయి నుంచి మొదలు, పై స్థాయి దాకా అక్రమ సంపాదనకు ఎగబడుతున్నారు. ఒకప్పుడు గ్రూప్ పరీక్షలు రాసేవాళ్లు, యుపిఎస్సీ పరీక్షలు రాసే వాళ్లు, సమాజ సేవ గురించి గొప్పగా మాట్లాడేవారు. కాని అలా మాట్లాడిన వాళ్లలో కూడా 90శాతం లంచాలు తీసుకుంటున్నారు. సమాజం మీద తమ పెత్తనాన్ని చూపించుకుంటున్నారు. తాము ఎంత కష్టపడి ఉద్యోగం సంపాదించుకన్నా, ప్రజలకు సేవలకులమే అనే సంగతి మర్చిపోతున్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులు ఎలా ప్రజా ప్రతినిదులుగా గెలిచి సేవ చేయాల్సింది పోయి, ఐదేళ్లలో ఎలా సంపాదించుకుంటున్నారో...చాలా మంది ఉద్యోగులు కూడా అలాంటి సంపాదనకే అలవాటు పడుతున్నారు. లంచాలు తమ హక్కు అనుకునేంతగా జనాన్ని పీడించుకు తింటున్నారు. పేదలైనా, పెద్దలైనా లంచాలలో తేడా లేదు. ఎవరైనా సరే అధికారులు కోరినంత ఇవ్వాల్సిందే. పనులు చేయించుకోవాల్సిందే. అలాంటి అదికారుల్లో రెండు రోజుల క్రితం పట్టుబడిన ఇద్దరు మహిళా ఉద్యోగుల మీద గతంలో నేటిధాత్రి వార్తలు రాయడం జరిగింది. డిఎమ్అండ్ హెచ్‌వోలు హొటల్‌లో మెనూ కార్డులో ధరలు రాసి పెట్టినట్లు, ప్రైవేటు ఆసుపత్రుల నుంచి ఎంతెంత వసూలు చేయాలన్నదానిపై కూడా రంగారెడ్డి డిఎంఅండ్‌హెచ్‌వో నిర్ణయం తీసుకున్నారన్న సంగతిని మొదట నేటిధాత్రి వార్తలు రాసింది. పెద్ద పెద్ద ప్రైవేటు ఆసుపత్రులకు ఒక రేటు, చిన్న మధ్య తరగతి ఆసుపత్రులకు ఒక రేటు ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్లు నేటిధాత్రికి వచ్చిన సమాచారం మేరకు వార్తలు రాయడం జరిగింది. ఆ సమయంలో రంగారెడ్డి డిఎంఅండ్ హెచ్‌వో స్వర్ణ కుమారి వసూళ్ల పర్వంపై కథనాలు రాయడం జరిగింది. నేటి ధాత్రిలో వచ్చిన వార్త అబద్ధమంటూ ,తనపై అసత్య ప్రచారాలు సాగిస్తుందని ప్రచారం మొదలు పెట్టారు. నేటిదాత్రి మీద లీగల్ చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. నేటిధాత్రి అంతు చూస్తానని బీరాలు పలుకుతూ పోయారు. ప్రజలకు సేవ చేస్తున్నామంటూ పెద్ద పెద్ద సుద్దులు చెప్పారు. స్వర్ణ కుమారి లాంచాలు ఎలా తీసుకుంటారో కూడానేటిధాత్రిలో రాయడం జరిగింది. అలాగే ఆమె ఏసిబికి పట్టుబడడం జరిగింది. ఇక మరో మహిళా ఉన్నతోద్యోగి సునీత టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ చేస్తున్న నిర్వాకంపై కూడా నేటిధాత్రిలో కథనాలు రాయడం జరిగింది. తాను అడిగింది ఇస్తే చాలు ఎన్ని అంతస్థులైనా నిర్మానం చేసుకోవచ్చు? అని పర్మిషన్లు ఇస్తూ వస్తున్నారని నేటిధాత్రి వార్తలు రాసింది. ఆ సమయంలో సునీత ఇలాగే నేటిధాత్రి మీద చిందులు తొక్కారు. కింది స్థాయి ఉద్యోగులను బెదిరించారు. నేటిధాత్రికి వివరాలు ఎలా తెలుస్తున్నాయో తెలిస్తే,కింది స్థాయి ఉద్యోగులను కూడా వదిలిపెట్టనని వారిని బెదిరించారు. పైగా నేటిధాత్రి మీద కేసులు నమోదు చేస్తానని చెప్పారు. ఇప్పుడు ఏకంగా నాలుగు లక్షల రూపాయలు తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు. ఈ రెండు మూడేళ్ల కాలంలో అవినీతి అదికారులు ఎంతో మంది పట్టుబడ్డారు. వేలమ ంది లంచాలు తీసుకుంటూ దొరికిపోయారు. అయినా లంచాలు తీసుకోవడం చాల మంది ఉద్యోగులు ఆపడం లేదు. లంచాలు తీసుకోకుండా ఒక్క పూట కూడా వుండడం లేదు. లంచం సొమ్ము ఇంటికి చేరకుండా నిద్ర కూడా పోవడం లేదు. రోజుకు ఎంత లంచం తీసుకున్నామన్న లెక్కలు తప్ప, ఉద్యోగ బాద్యతలు ఎప్పుడో గాలికి వదిలేశారు? కారణం ఏసికి రెడ్ హాండెడ్‌గా దొరికినా ఉద్యోగం పోయేది లేదు. కేసులు నిలిచేది లేదు. ఇది మరీ విచిత్రం. ఓ వైపు రెడ్ హాండ్‌డెడ్‌గా పట్టుబడిన వారి కేసులు కోర్టులో ఎందుకు వీగిపోతున్నాయో అర్ధం కాదు? అలాంటప్పుడు ఏసిబి వుండడం ఎందుకు? పట్టుకోవడం ఎందుకు? అ ందుకోసం అ ంత పెద్ద వ్యవస్ధ ఎందుకు? ఎంతో కష్టపడి ఏబిసి అదికారులు లంచాల వతారులను పట్టుకుంటే నాలుగు రోజులు గడిచిపోగానే పట్టుబడిన వాళ్లే మళ్లే కొలువుల్లో చేరుతుంటే వారి శ్రమకు ఫలితమేది? వారి తెగువకు గుర్తింపు ఏది? ఏబిసి వాళ్లు పట్టుకోవడం షరామామూలే!! పట్టుబడిన వాళ్లు మళ్లీ కొలువులోకి రావడం ఆనవాయితే అన్నట్లు వుంది. లక్షలకు లక్షలు తీసుకొని కోట్లకు కోట్లు కూడబెట్టుకున్న తర్వాత పట్టుబడినా కొంపలు మునిగిపోయేదేమీలేదన్నట్లు ఉద్యోగులు వ్యవహరిస్తున్నారు. ఇంకా మరీ విచిత్రమైన విషయమేమిటంటే అడ్డంగా లంచం తీసుకుంటూ దొరికిన ఉద్యోగులకు మళ్లీ కొలువు రావడమే కాదు, ప్రమోషన్లు ఇస్తూ పోస్టింగులు ఇస్తున్నారు. ఉద్యోగ పరిభాషలో ఇలాంటి వారికి ఏమైనా ప్రత్యేకమైన దారులు ఏర్పాటు చేస్తున్నారా? అనే అనుమానం రాకమానదు. నేటిదాత్రి వంటి మీడియాలో ఎన్ని వార్తలు వచ్చినా, ఎంత మంది ఆరోణలు చేసినా లంచాలు తీసుకోవడం మానుకోవడం లేదు. అసలు లంచం తీసుకోవడం అనేది హక్కుగా భావిస్తున్నట్లున్నారు. పట్టుబడితే మహా అయితే ఏమౌతుంది. తాత్కాలికంగా విరామం దొరుకుతుంది. నాలుగు రోజులు జైలుకు వెళ్తే బెయిలు వస్తుంది. ఏడాది కళ్లు మూసుకుంటే కాలం గడిచిపోతుంది. రెండేళ్లలో మళ్లీ ఉద్యోగం వస్తుంది. ఇంతే ఇంకేముంది? అంటున్నారు. అంతే కాదు జైలులో హాయిగా యోగా, మెడిటేష్ చేసుకుంటూ కాలక్షేపం చేస్తామని కూడా చెబుతున్న వాళ్లు వున్నారు. ఎందుకంటే ఇంతకు ముందు లంచాలు తీసుకొని పట్టుబడి జైలుకు వెళ్లిన అదికారులు చెప్పే మాటలు వింటే ఆశ్చర్యం వేస్తుంది. ఏముంది టైమ్‌కు అన్నీ అందిస్తారు. క్రమశిక్షణ అలవాటు పడుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. ప్రశాంతమైన వాతావరణంలో జైలు ప్రకృతి చికిత్సాలయంలా వుంటుంది. నలభై రోజులు కళ్లు మూసుకొని తెరిచింతనే అయిపోతాయి. సకల సకర్యాలతో ఉద్యోగులును గౌరవంగా చూసుకుంటారు. సమయానికి పుడ్ పెడతారు. ఇతర ఖైదీలతో కాకుండా ప్రత్యేకమైన ప్రదేశంలో వుంచుతారు. టైం పాస్‌కు ఇబ్బంది లేదు. డబ్బులు పెట్టుకున్నా అన్ని వైద్య సౌకర్యాలు అందవు. ఎంతో జాగ్రత్తగా చూసుకుంటారు. రిమాండ్ గడువు ముగిసే దాకా ఎంతో కేర్ తీసుకుంటారు? జైలు నుంచి పంపిస్తారు. ఒక వేళ నేరం రుజువైతే పూర్తిగా ఉద్యోగం పోతుందే గాని, జైలుకు వెళ్లే అవసరం రాదు. ఈ మాత్రం దానిని భయపడం ఎందుకు? లంచాలు తీసుకోకుండా వుండడం ఎందుకు? నూటికి తొంబైతొమ్మిది శాతం ఉద్యోగం పోదు. ఎన్ని లక్షలైనా ఖర్చుపెట్టి మళ్లీ కొలువు తెచ్చుకుంటాం...మళ్లీ వాటిని లంచాలతోనే వసూలు చేసుకుంటాం..లంచాలు మాత్రం వదిలేయం?? అని పట్టుబడిన ఉద్యోగులు అంటున్నారు. పశ్చాత్తాపం మాత్రం ఏ ఒక్కరూ పడడం లేదు. తప్పు చేశానన్న భావన ఏ ఒక్కరిలోనూ కనిపించడం లేదు!!



# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



శుక్రవారం 09-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 171 రూ॥ 6.00







# అందరికి ఆప్తుడు..

# బడుగుల బాంధవుడు!









చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- అన్నా అని గడప తొక్కితే ఆదుకుంటాడు.
- పేదల పెన్నిధిగా సేవ చేస్తుంటాడు.
- ఖైరతాబాద్ లో గోవర్ధనుడు అంటే అందరి వాడు.
- అన్ని పార్టీలకు అజాత శత్రువు గోవర్ధనుడు.
- రాజకీయాలకు అతీతంగా అందరినీ ఆదుకుంటున్నారు.
- అనేక సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటాడు.
- 118 బస్తిలలో పేరున్న నాయకుడు.
- ఏదో ఒక రూపంలో ఆ కుటుంబాలకు అండగా నిలిచిన గోవర్ధనుడు.
- సమాజం లో సామజిక చైతన్యం నింపిన వాడు.
- ఎంతో మంది పేదలకు గూడు కల్పించిన ఉదార వాది పల్లపు గోవర్ధనుడు.

- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా సేవకుడు.
- బస్తీల అభివృద్ధి కోసం పాటు పడిన నాయకుడు.
- ప్రజలే జీవితంగా సాగుతున్న ప్రజా బంధు గోవర్ధనుడు.
- ఖైరతాబాద్ గుండెల్లో నిండి వున్న అభిమాన ధనుడు.

## ఖైరతాబాద్ ఉప ఎన్నికలో ఏ పార్టీ నుంచి టిక్కెట్ ఇచ్చినా అలవోకగా గెలిచే అవకాశం వున్న నాయకుడు.

- పల్లన్నా అని ప్రజలంతా నోరారా పిలుచుకుంటారు.
- అగ్రవర్ణ పేదలకు కూడా ఆశ్రయాలు కల్పించిన మానవతా వాది గోవర్ధనుడు.
- వ్యక్తి గానే ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపిన నాయకుడు.
- ప్రజా ప్రతినిధి అయితే ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాడు.

**హైదరాబాదద్, నేటిధాత్రి:**
పేదలు ఏ కులంలో వున్నా వాళ్లంతా నా కులం. వాళ్లే నా బలం, వాళ్లే నా బలగం. ఆ పేదలే నా ధైర్యం. ఆ పేదలే నా దీరత్వం, నా వీరత్వం. నా పోరాటం. మీ కోసం ఎవరినైనా ఎదరిస్తా! ఎంతకైనా తెగిస్తా! పేదల సంక్షేమం కోసం పాటుపడతా! పేదల కోసం కదలి వస్తా! మనం నైజాం పాలన కింద నిలిగిన వాళ్లం. చెమట కష్టంమీద బతికిన వాళ్లం. ఆంధ్రా నుంచి వచ్చిన నాయకులను ఇంత కాలం నమ్ముకున్నాం. వాళ్లు మనంతో ఊడిగం చేయించుకున్నారు. మనల్ని అక్కడే వదిలేశారు. ఆ నాయకుల ఇంటి ముందు చేతులు కట్టుకొని నిలబడే కాలం వద్దు. మన ఇంటి ముందు మనం నిలబడితే సమస్యలు పరిష్కారం కావాలి. అందు కోసం నేనున్నాను..మీ కోసం పనిచేస్తాను. ఇంత కాలం ఎవరెరో పల్లకి మోశాం..ఇక మన పల్లకి మనమే మోసుకుందాం! మన బస్తీలు మనమే బాగు చేసుకుందాం! మాయ మాటలు చెప్పే నాయకులకు కర్రు కాల్చి వాత పెడదాం...అని ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన పేదల నాయకుడు పల్లపు గోవర్ధన్ చెప్పిన మాటలు. ప్రజలంతా కోరితే ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పల్లపు గోవర్ధన్ చేసిన వ్యాఖ్యలు. వ్యక్తిగా ఎన్ని లక్ష్యాలైనా వుండొచ్చు. ఆశయాలు వుండొచ్చు. కాని ప్రజా సేవ ఆశయంగా బతికేవాళ్లు మన సమాజంలో అతి కొద్ది మంది మాత్రమే వుంటారు. అలాంటి వ్యక్తిత్వాన్ని పునికి పుచ్చుకున్న నాయకుడు, ప్రజా సేవకుడు, పల్లపు గోవర్ధన్. సెంటు సీసాల వాసన తెలిసిన నాయకుడు కాదు. చెమట చుక్కల విలువ తెలిసిన నాయకుడు. కష్టం తెలిసిన నాయకుడు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు. ప్రజల్లో ఒకడిగా వుండే నాయకుడు. ప్రజల కోసమే నిలిచే నాయకుడు. ప్రజలను ప్రేమించే నాయకుడు. ప్రజల బాగోగులు చూసుకునే నాయకుడు. ప్రజలంటే ప్రాణమిచ్చే నాయకుడు. ప్రజల కోసం జీవితం అర్పించిన నాయకుడు. ప్రజల మధ్యే వుండే నాయకుడు. ప్రజల కోసమే పనిచేసే నాయకుడు. ప్రజా నాయకుడిగా జీవితాన్ని గడుపుతున్న సామాజిక సేవకుడు. చెమట చుక్కల నుంచి ఎదిగిన నాయకుడు. చెమట చుక్కలతోనే బతికే వాళ్లకు అండగా నిలిచిన నాయకుడు. వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు. వాళ్ల కోసమే నిరంతరం శ్రమించే నాయకుడు పల్లపు గోవర్ధన్. అందుకే ప్రజలకు ఆయనంటే ఎంతో ఇష్టం. పల్లపు గోవర్ధన్ అంటే ఎంతో గౌరవం. ప్రజలంటే కూడా పల్లపు గోవర్ధన్‌కు అంతే ప్రాణం. అందుకే ఆయన అందరికీ ఆప్తుడయ్యారు. బడుగులకు బాందవుడయ్యారు. అగ్ర కుల పేదలకు కూడా ఆత్మీయుడయ్యారు. పేదల పెన్నిదిగా మారారు. సమస్య ఎక్కడుంటే అక్కడ పల్లపు గోవర్ధన్ వాలిపోతారు. ప్రజల కష్టం తెలుసుకుంటాడు. ప్రజల మేలుకోసం పని చేస్తుంటారు. అది చిన్న సమస్య అయినా పెద్ద సమస్య అయినా సరే పరిష్కారమయ్యే వరకు పని చేస్తారు. ప్రజలకు ఆ సమస్యలనుంచి విముక్తి చేస్తుంటాడు. అదీ పల్లపు గోవర్ధన్ అని అందరి చేత శభాష్ అనిపించుకుంటారు. అంతగా ప్రజల్లో మమేకమైన నాయకుడు ఖైరతాబాద్ నియోజకవర్గంలోనే లేరు. అంతగా ప్రజలను ప్రేమించే నాయకుడు కూడా మరొకరు కనిపించరు. పేదలకోసం ఆయన

08 లో

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22nd ANNIVERSARY

శుక్రవారం 09-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 171 రూ॥ 6.00




నానా పటేకర్ మృతి.. భారతీయ సినిమాకు

## తీరని లోటు

- సహజ నటనతో చెరగని ముద్ర వేశారు
- సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం



హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రముఖ నటుడు నానా పటేకర్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం భారతీయ సినీ పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు. హిందీ, మరాఠీ చిత్ర పరిశ్రమల్లో తనదైన శైలిలో నటిస్తూ నానా పటేకర్ చెరగని ముద్ర వేశారని కొనియాడారు.
అద్భుతమైన నటన, సహజ అభినయంతో ప్రేక్షకుల హృదయాల్లో ఆయన ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని సీఎం తెలిపారు. విభిన్న పాత్రలకు తన నటనా ప్రతిభతో ప్రాణం పోసిన నానా పటేకర్ భారతీయ సినిమా రంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.
దశాబ్దాల పాటు తన నటనతో ప్రేక్షకులను అలరించిన ఆయన ఇక లేరనే వార్త సినీ అభిమానులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందన్నారు. నానా పటేకర్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అభిమానులకు రేవంత్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# లోక్ భవన్ వద్ద ఉద్రిక్తత!

- మహేశ్‌గౌడ్, మంత్రుల అరెస్ట్
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని 'చలో లోక్‌భవన్'

హైదరాబాద్, నేటిధాత్రి:
కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, టీజేఎస్, వామపక్ష పార్టీలు చేపట్టిన 'చలో లోక్‌భవన్' ఆందోళన ఉద్రిక్తంగా మారింది. ఖైరతాబాద్ నుంచి లోక్‌భవన్ వైపు ర్యాలీగా బయలుదేరిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు, ఇండియా కూటమి నేతలను పోలీసులు అడ్డుకున్నారు.

**300 మీటర్ల దూరంలోనే అడ్డగింత**

లోక్‌భవన్‌కు సుమారు 300 మీటర్ల దూరంలో పోలీసులు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆందోళనకారులను ముందుకు వెళ్లకుండా అడ్డుకోవడంతో నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ర్యాలీని అడ్డుకోవడంపై మంత్రులు, ఎమ్మెల్యేలు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మహేశ్‌గౌడ్ సహా నలుగురు అరెస్ట్**



ఆందోళనకు దిగిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**దేశవ్యాప్తంగా 'సేవ్ డెమోక్రసీ' నిరసనలు**

ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయంటూ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి.

## ఓటు చోరీ.. ప్రజాస్వామ్యంపై దాడి!

- 92 లక్షల ఓట్లు తొలగించారు: మహేశ్‌గౌడ్



హైదరాబాద్, నేటిధాత్రి:
మోదీ ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరిస్తుందో దేశ ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా ప్రజలు మేల్కొనాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో కొనసాగేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో యథేచ్ఛగా ఓటు చోరీ జరుగుతోందని ఆరోపించారు. బిహార్, పశ్చిమ బెంగాల్ తర్వాత తెలంగాణను కూడా బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్‌తో బీజేపీ కుమ్మక్కై తెలంగాణలో 92 లక్షల ఓట్లు తొలగించిందని ఆరోపించారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగానే నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హయాంలో 12 ఏళ్లలో దేశ ప్రజలకు ఎంత మేలు జరిగిందో ఆలోచించాలని మహేశ్‌గౌడ్ అన్నారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.





- జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాల్సిందే
- ఓటర్ల జాబితా సవరణపై కేంద్ర ఎన్నికల సంఘంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజం

## సీఈసీ దిగేంతవరకు పోరాటం!

హైదరాబాద్, నేటిధాత్రి:
కేంద్ర ఎన్నికల సంఘం తీరుతో ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసం దెబ్బతింటోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో నిజమైన ఓటర్లను తొలగిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

**'ఓట్ల తొలగింపుతో ఫలితాల ప్రభావానికి యత్నం'**

ఇండీ కూటమి ఇచ్చిన 'ప్రజాస్వామ్య పరిరక్షణ' పిలుపులో భాగంగా టీపీసీసీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు 'చలో లోక్‌భవన్' ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల నుంచి భారీగా పేర్లు తొలగించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్లను తొలగించడం ద్వారా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

**'ప్రతిపక్షాలతో సంప్రదింపులేవీ లేవు'**

ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతిపక్ష పార్టీలను సంప్రదించడం లేదని మంత్రి విమర్శించారు. స్థానిక ఓటర్ల నమోదు అధికారుల అధికారాలను బలహీనపరిచేలా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించకుండా అధికార పక్షానికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటోందన్నది తమ ఆరోపణ అని తెలిపారు.

**లోక్‌భవన్ వైపు కదిలిన నేతలు.. నిర్బంధం**

ర్యాలీలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు, ఇండీ కూటమి నేతలు పాల్గొన్నారు. లోక్‌భవన్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన సమయంలో పోలీసులు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు.

# సింగరేణి సంక్షోభంలో.. కార్మిక గర్జన!



## 14న రామగుండంలో భారీ సభ

- సింగరేణి సమస్యలపై ప్రత్యక్ష పోరుకు సిద్ధం: హరీశ్‌రావు

హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. కార్మికుల సమస్యల పరిష్కారం, సింగరేణి పరిరక్షణ కోసం ఈనెల 14న రామగుండంలో 'సింగరేణి కార్మిక గర్జన' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. సాయంత్రం 5 గంటలకు జరిగే సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

**లాభాల్లో వాటా ఏదీ?**

దసరాకు ముందు సింగరేణి లాభాలను ప్రకటించి కార్మికులకు వాటా ఇవ్వడం ఆనవాయితీ అని హరీశ్‌రావు అన్నారు. ఈ ఏడాది దసరా సమీపిస్తున్నా లాభాలు ప్రకటించకపోవడంపై ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో 32 శాతం వరకు లాభాల వాటా ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది 16 శాతమే ఇచ్చిందని, 2024-25లో కేవలం 12.5 శాతం వాటా ఇచ్చిందని ఆరోపించారు. కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.

**లాభాలు రూ.6,394 కోట్ల నుంచి..!?**

2022-23లో రూ.2,022 కోట్లు, 2023-24లో రూ.4,712 కోట్లు, 2024-25లో రూ.6,394 కోట్ల లాభాలు వచ్చినట్లు హరీశ్‌రావు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు లాభాలు ప్రకటించలేదని, తమకు అందుతున్న సమాచారం ప్రకారం రూ.1,800 కోట్లు కూడా మించకపోవచ్చని అన్నారు. లాభాలు భారీగా తగ్గడానికి పరిపాలనా వైఫల్యమే కారణమని ఆరోపించారు.

**ఉత్పత్తి తగ్గిందని ఆరోపణ**

కార్మికులు కష్టపడి పనిచేస్తున్నా ప్రభుత్వ నిర్ణయాల వల్ల సింగరేణి పరిస్థితి దిగజారుతోందని హరీశ్‌రావు అన్నారు. గతంలో ఒక కార్మికుడి ఒక్క షిఫ్ట్ ఉత్పత్తి 6.39 టన్నులు ఉండగా.. ప్రస్తుతం 7.56 టన్నులకు పెరిగిందని తెలిపారు. అయినా 2023-24లో 70 మిలియన్ టన్నులుగా ఉన్న బొగ్గు ఉత్పత్తి 2025-26లో 58 మిలియన్ టన్నులకు తగ్గిందని ఆరోపించారు.

**'సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చారు'**

టెండర్లు వాయిదా వేయడం, అధిక ధరలకు టెండర్లు కట్టబెట్టడం, సకాలంలో గనులు ప్రారంభించకపోవడం, కాంట్రాక్టర్లకు చెల్లింపులు నిలిపివేయడం వంటి నిర్ణయాలతో సంస్థ నష్టాల్లోకి వెళ్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. అవినీతి, బంధుప్రీతి కారణంగా సింగరేణి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.

**'కార్మిక సమస్యలపై పోరాటం'**

లాభాల్లో పూర్తి వాటా ఇవ్వాలని, మెడికల్ బోర్డుల ద్వారా అర్హులకు డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాలని, వెంటనే సింగరేణి ఎన్నికలు నిర్వహించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సింగరేణి బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. జీవో 76 కింద మిగిలిన కార్మికులకు సేల్‌డీడ్ ద్వారా ఇళ్ల స్థలాలపై హక్కులు కల్పించాలని కోరారు.

**ప్రైవేటీకరణపై హెచ్చరిక**

సింగరేణి ప్రైవేటీకరణకు దారితీసే చర్యలను ప్రభుత్వం మానుకోవాలని హరీశ్‌రావు హెచ్చరించారు. సంస్థను కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతోందన్నారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్‌రెడ్డి చొరవ తీసుకుని సింగరేణికి కొత్త గనులు కేటాయించాలని కోరారు. రామగుండం సభకు కార్మికులు, సింగరేణి ప్రాంత ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## భద్రకాళి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు




- 11 నుంచి 21 వరకు వైభవంగా ఉత్సవాలు
- మీడియా సమావేశంలో ఆలయ ఈవో రామల సునీత వెల్లడి

వరంగల్, నేటిధాత్రి:
ఓరుగల్లు ఇలవేల్పు దైవంగా కొలువుదీరిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈనెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రామల సునీత తెలిపారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఉత్సవాల వివరాలను ఆమె వెల్లడించారు.

**భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆలయ అర్చకులు శేషు, ఇతర అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2 నెలల 13 రోజులకే అరుదైన ఘనత

టేక్మాల్, నేటిధాత్రి:
మెదక్ జిల్లా టేక్మాల్ మండలానికి చెందిన రెండు నెలల చిన్నారి లింగంపల్లి సువిక్ష నందన అరుదైన ప్రపంచ రికార్డు సాధించింది. కేవలం 2 నెలల 13 రోజుల వయసులోనే నిటారుగా తలను పైకి ఎత్తి, ఇరువైపులా సులువుగా తిప్పిన ప్రత్యేక శారీరక సామర్థ్యాన్ని ప్రదర్శించింది.
చిన్నారి తల నియంత్రణ, మెడ బలం, సమతుల్యత, సమన్వయాన్ని పరిశీలించిన బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నిర్వాహకులు ఈ ఘనతను అధికారికంగా గుర్తించారు. వరల్డ్ రికార్డు ధ్రువీకరణ పత్రంతో పాటు గుర్తింపు పత్రం, పతకం, ప్రత్యేక అవార్డును అందజేశారు.
సువిక్ష నందన తల్లిదండ్రులు లింగంపల్లి రజిత, జనార్ధన్ వ్యవసాయ శాఖలో



వ్యవసాయ విస్తరణ అధికారులుగా పనిచేస్తున్నారు. తమ కుమార్తె పసిప్రాయంలోనే ప్రపంచ రికార్డు సాధించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు.

## కో ఆప్షన్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

- బీఆర్ఎస్ బలాన్ని చూసే వాయిదా: ఎర్రబెల్లి
- రైతులు రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారు.. కేసీఆర్‌పై కొత్త నాటకానికి తెరలేపారు



తొర్రూరు, నేటిధాత్రి:
మున్సిపాలిటీల్లో కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఎక్కువగా ఉన్నారనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన కౌన్సిలర్ల హక్కులను కాపాడాలని అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాజీ సీఎం కేసీఆర్ భూముల అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టి మళ్లిస్తోందని విమర్శించారు. కేసీఆర్ భూకబ్జాలంటూ కొత్త నాటకానికి తెరలేపుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన అన్నదమ్ములకు వందల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు. రైతులు రైతుబంధు, యూరియా, విద్యుత్, రుణమాఫీ, సాగునీరు వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఎర్రబెల్లి అన్నారు. రైతు బీమాపైనా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగించాలని, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## దళారుల చెర నుంచి రైతులను రక్షించండి



నిజామాబాద్, నేటిధాత్రి:
రైస్ మిల్లర్ల సంఘం నాయకులు, కొందరు దళారుల నుంచి వరి రైతులను రక్షించాలని తెలంగాణ రక్షణ సేన నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ కలెక్టరేట్‌లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. రెండు రోజుల క్రితం వరకు క్వింటాల్ సన్నరకం ధాన్యాన్ని రూ.3,600 నుంచి రూ.3,900 వరకు కొనుగోలు చేశారని, మిల్లర్ల సంఘం నాయకులు వ్యాపారులను బెదిరించడంతో ధరలు తగ్గిపోయాయని ఆరోపించారు. ప్రస్తుతం వ్యాపారులు ధాన్యం కొనుగోలు చేయడం లేదని, కొనుగోలు చేసినా క్వింటాల్‌కు రూ.3,300కు మించి చెల్లించడం లేదని తెలిపారు. కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని క్వింటాల్ ధాన్యానికి రూ.4 వేల ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కస్టమ్ మిల్లింగ్‌లో అక్రమాలకు పాల్పడ్డ మిల్లర్లపై, వ్యాపారులను బెదిరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాధనానికి నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేయొద్దని కోరారు.

## ఏసీబీ వలకు ఫారెస్ట్ అధికారి!

- రూ.12 వేల లంచం తీసుకుంటూ పట్టివేత
- టింబర్ డిపో లైసెన్స్ పునరుద్ధరణకు లంచం డిమాండ్



ఖానాపూర్, నేటిధాత్రి:
టింబర్ డిపో లైసెన్స్ పునరుద్ధరణతో పాటు డిపోపై నివేదిక ఇవ్వకుండా ఉండేందుకు రూ.12 వేలు లంచం తీసుకుంటూ ఖానాపూర్ రేంజ్ అటవీశాఖ సెక్షన్ అధికారి అయిండ్ల రవీందర్ ఏసీబీకి పట్టుబడ్డారు.
లంచం డిమాండ్ చేయడంతో డిపో యజమాని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. గురువారం లంచం తీసుకుంటుండగా రవీందర్‌ను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి కరీంనగర్ కోర్టులో హాజరుపరిచినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## పరిహారం కోసం డిప్యూటీ కలెక్టర్ కాళ్లపై పడ్డ బాధితులు!

**9 ఏళ్లుగా పరిహారం అందలేదని ఆవేదన**

నల్లగొండ, నేటిధాత్రి:
కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల ప్రాజెక్టులో భూములు కోల్పోయిన బాధితులు పరిహారం కోసం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో ఆందోళనకు దిగారు. 2013 జీవో ప్రకారం పరిహారం మంజూరైనా తొమ్మిదేళ్లుగా తమకు డబ్బులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిహారం కోసం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్--1 అధికారి లీల కాళ్లపై పడి



బాధితులు వేడుకున్నారు. ముడుపులు చెల్లించనందుకే పరిహారం నిలిపివేశారని అధికారులపై ఆరోపణలు చేశారు. దీనిపై స్పందించిన డిప్యూటీ కలెక్టర్.. రెడ్ పిటిషన్లు ఉండటంతోనే పరిహారం పెండింగ్‌లో ఉందని వివరించారు.

# ఆదివారం వస్తే.. వసూళ్ల మోత?

**•వైద్యం,పరీక్షల ఖర్చులపై పట్టణంలో చర్చ.. •నిబంధనల అమలుపై ప్రశ్నలు**

పరకాల,నేటిధాత్రి:
పట్టణంలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు,క్లినిక్‌లలో వైద్య సేవలకు సంబంధించిన ఖర్చులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.ముఖ్యంగా ఆదివారం రోజుల్లో స్పెషలిస్టు వైద్యులు అందుబాటులోకి వస్తారనే నేపథ్యంలో వైద్యం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.ఈ క్రమంలో వైద్య సంప్రదింపులు,పరీక్షలు,మందులు తదితర ఖర్చులు కొన్ని సందర్భాల్లో ప్రజలకు భారంగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లోని కొందరు ఆర్‌ఎంపీలు రోగులను పట్టణంలోని ఆసుపత్రులు,క్లినిక్‌లకు సూచిస్తున్నారనే చర్చ కూడా ఉంది.ఈ వ్యవహారంలో ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు ఉన్నాయేమోనన్న అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.అయితే వీటిపై ఎలాంటి నిర్ధారణ లేనందున వాస్తవ పరిస్థితి ఏమిటన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది.




### పరీక్షల పేరుతో అదనపు భారం?

చిన్నపాటి ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రులకు వెళ్లినప్పుడు కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేయించుకోవాల్సి వస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వైద్య సంప్రదింపులు,పరీక్షలు,మందులు తదితర ఖర్చులు కలిపి రోగులపై ఆర్థిక భారం పడుతోందనే చర్చ జరుగుతోంది.వందల రూపాయల్లో ఖర్చవుతుందని భావించిన కొన్ని ఆరోగ్య సమస్యలకు వైద్య సంప్రదింపులు,పరీక్షలు,మందులు తదితర ఖర్చులు కలిపి వేల రూపాయలకు చేరుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.అయితే రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి అవసరమైన పరీక్షలు,చికిత్స మారే అవకాశం ఉన్నందున ఈ అంశంపై నిర్ధారణకు రావడం సరికాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### గడువు తేదీ మందులపైనా ఆరోపణలు

పట్టణంలోని కొన్ని మెడికల్ షాపుల్లో గడువు ముగియడానికి ఒకటి,రెండు రోజులే మిగిలి ఉన్న మందులను కూడా విక్రయానికి ఉంచుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మందులు కొనుగోలు చేసే సమయంలో గడువు తేదీని పరిశీలించాల్సిన అవసరం ఉందనే చర్చ జరుగుతోంది.ఈ ఆరోపణల్లో వాస్తవమెంత అన్నది సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహిస్తేనే స్పష్టమయ్యే అవకాశం ఉంది.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాలు కావడంతో వైద్య సేవలు,పరీక్షలు, మందుల విక్రయాల్లో నిబంధనలు సక్రమంగా అమలయ్యేలా పర్యవేక్షణ ఉండాలని పట్టణంలో అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వైద్య సేవల విషయంలో ప్రజలకు అనవసరమైన ఆర్థిక భారం కలగకుండా,మందుల విక్రయాల్లో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికంగా కోరుతున్నారు.

## గవర్నర్ కోటాలో రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

**ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అధిష్ఠానానికి లంబాడి హక్కుల పోరాట సమితి విజ్ఞప్తి**



హనుమకొండ, నేటిధాత్రి:
మాదిగ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా ప్రముఖ వైద్యుడు, ప్రజాసేవకుడు డా. పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు.
ఎన్ఎస్‌యూఐ నుంచి కాంగ్రెస్ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన రామకృష్ణ.. ఎన్నో ఏళ్లుగా పార్టీలో కొనసాగుతూ ప్రజా సమస్యలు, దళిత–బహుజన సంక్షేమం కోసం పనిచేస్తున్నారని వెంకట్ నాయక్ తెలిపారు. ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం సుమారు 30 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఆయనకు మద్దతుగా సిఫారసు లేఖలు ఇచ్చారని పేర్కొన్నారు.
గత ప్రభుత్వ హయాంలో పలు కేసులు ఎదురైనా పార్టీ మారకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగారని తెలిపారు. గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో టికెట్ దక్కకపోయినా కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేశారని చెప్పారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను అధిష్ఠానం గుర్తించాలని కోరారు.
రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలు, బలహీన వర్గాలకు వైద్య, సామాజిక సేవలు అందిస్తూ ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజాసేవ కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలోని ఉద్యోగానికి రాజీనామా చేసి సేవా కార్యక్రమాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ఆయన సేవలకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా విదేశాల నుంచి కూడా పలు అవార్డులు లభించాయని చెప్పారు.
వైద్య రంగంలో అనుభవంతో పాటు ప్రజా సమస్యలపై ఉద్యమకారుడిగా, దళిత–బహుజన వర్గాల గొంతుకగా పనిచేస్తున్న రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే మాదిగలతో పాటు పేదలు, దళిత–బహుజన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందని అజ్మీర వెంకట్ నాయక్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బానోతు లక్ష్మణ్ నాయక్, భాస్కర్ నాయక్, పంతుల్య వీరన్న, సమ్మేలాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు వర్ధన్నపేటలో ప్రేమజంట ఒక్కటైంది!

**•నాలుగో రోజు దీక్షకు ముగింపు.. శ్రీకాంత్–శ్రీదేవి పెళ్లి •ఎమ్మెల్యే నాగరాజు చొరవతో పెళ్లికి అంగీకారం**

**తల్లిదండ్రులు, మున్సిపల్ చైర్మన్ సారంగపాణి సుజాత సమక్షంలో దండలు మార్చుకున్న జంట**

వర్ధన్నపేట, నేటిధాత్రి:
ప్రియుడు శ్రీకాంత్‌తో పెళ్లి జరిపించాలంటూ గత మూడు రోజులుగా అతడి ఇంటి ఎదుట దీక్ష చేస్తున్న దళిత యువతి శ్రీదేవికి ఎట్టకేలకు న్యాయం జరిగింది. నాలుగో రోజు శ్రీకాంత్–శ్రీదేవి పెళ్లి దండలు మార్చుకుని ఒక్కటయ్యారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకుని ఇరువర్గాలతో మాట్లాడటంతో శ్రీకాంత్ పెళ్లికి అంగీకరించినట్లు తెలిసింది. వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ సారంగపాణి, సుజాత దంపతుల సమక్షంలో ప్రేమజంట వివాహ బంధంతో ఒక్కటైంది. మూడు రోజులుగా యువతి చేస్తున్న నిరసన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడంతోపాటు, ఆమె వద్ద ఉన్నట్లు చెబుతున్న ఆధారాలు, వివరాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

### ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం!!

యువతి ఆందోళనపై వివిధ వర్గాల నుంచి స్పందనలు రావడంతో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు చెబుతున్నారు. చివరకు ఇరువర్గాల సమక్షంలో పెళ్లికి అంగీకారం కుదిరి ప్రేమజంట ఒక్కటైంది.

### పార్టీ ప్రతిష్ఠ కోణంలోనూ చర్చ

అయితే ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే చొరవ వెనుక ఆడపిల్లకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోపాటు, విషయం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీయడంతో పార్టీ ప్రతిష్ఠకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఆలోచన కూడా ఉండి ఉండొచ్చన్న చర్చ స్థానికంగా వినిపిస్తోంది.

### చివరకు ఒక్కటైన ప్రేమజంట

మూడు రోజులుగా కొనసాగిన నిరసనకు పెళ్లితో తెరపడటంతో శ్రీదేవి కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రేమజంట వివాహ



బంధంతో ఒక్కటవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది.

## సీఎం ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రచారాన్ని సహించేది లేదు

**•సోషల్ మీడియాలో అసత్య ప్రచారంపై చర్యలు తీసుకోవాలి**
**•డీజీపీకి టీపీసీసీ నేత డా. పెరుమాండ్ల రామకృష్ణ విజ్ఞప్తి**



హనుమకొండ, నేటిధాత్రి:
ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వం, ప్రతిష్ఠను దెబ్బతీసేలా సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య, నిరాధార ప్రచారాన్ని సహించేది లేదని టీపీసీసీ నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డా. పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కొందరు చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.

### రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలి

భాజపా, భారాసకు చెందిన కొందరు నాయకులు రాజకీయ విమర్శల పేరుతో ముఖ్యమంత్రి వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేస్తున్నారని రామకృష్ణ ఆరోపించారు. సినిమా నటితో ముఖ్యమంత్రికి సంబంధాలు ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రచారం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.

### అడ్డదారిలో దెబ్బతీయాలని చూస్తే..

రాజకీయంగా రేవంత్‌రెడ్డిని ఎదుర్కోలేక అడ్డదారిలో ఆయన వ్యక్తిగత పరువుకు భంగం కలిగించేలా అసత్య ప్రచారం చేయడాన్ని సహించేది లేదని రామకృష్ణ స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

### నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

అసత్య ప్రచారానికి పాల్పడుతున్న వారిని గుర్తించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ, సంబంధిత పోలీసు అధికారులను డా. పెరుమాండ్ల రామకృష్ణ కోరారు. సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

**నిరుపేదలకు వైద్యం.. అణగారిన వర్గాలకు అండగా నిలిచారు**



హనుమకొండ, నేటిధాత్రి:
దళిత, బహుజన, అణగారిన వర్గాల హక్కుల కోసం రెండు దశాబ్దాలుగా పోరాడుతున్న సీనియర్ కాంగ్రెస్ నేత, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డా. పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండలో ఆయన మాట్లాడారు.

### పేదల డాక్టర్‌గా సేవలు

ఉన్నత విద్యావంతుడిగా, వైద్యుడిగా, సామాజిక కార్యకర్తగా రామకృష్ణ విద్య, వైద్య రంగాల్లో సేవలందిస్తున్నారని కుమార్ గాడ్గే తెలిపారు. రామకృష్ణ ఆసుపత్రి ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. రామకృష్ణ ట్రస్టుతో పాటు కాకతీయ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీని స్థాపించి పేద వర్గాలకు ఆర్థికంగా చేయూత అందిస్తున్నారని పేర్కొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో కీలక పాత్ర

మాదిగ, మాదిగ ఉపకులాల హక్కుల కోసం రామకృష్ణ 20 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశారని గుర్తు చేశారు.

### సామాజిక న్యాయం కోసం పోరాటం

నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో మాదిగ, దళిత, బహుజన వర్గాల యువతను

**•సీఎం, మంత్రులు, కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి సారించాలి**
**•రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే**

చైతన్యపరుస్తూ విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అందేలా కృషి చేస్తున్నారని కుమార్ గాడ్గే తెలిపారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్నారని అన్నారు.

### శాసనమండలిలో అణగారిన వర్గాల గొంతుక

సామాజిక సేవా రంగంలో చేసిన కృషిని పరిగణనలోకి తీసుకుని రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(3) ప్రకారం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి డా. పెరుమాండ్ల రామకృష్ణను పరిగణించాలని కోరారు. ఆయనకు అవకాశం కల్పిస్తే అణగారిన వర్గాల సమస్యలను శాసనమండలిలో వినిపించే అవకాశం ఉంటుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తుమ్మ కిరణ్, తాళ్లపల్లి రమేష్‌గౌడ్, మేకల కుమార్‌యాదవ్, కుక్కల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం.. సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం

**–ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ఉద్దేశం: మంత్రి గడ్డం వివేకానంద**



మంచిర్యాల,నేటిధాత్రి:
ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగారాలు,గనులు––భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.గురువారం మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, తహసీల్దార్ సతీష్,ఎంపీడీవో రాజేశ్వర్‌తో కలిసి పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణ, చదువుపై ఏకాగ్రత పెంపొందించడమే సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చన్నారు.మందమర్రి మోడల్ స్కూల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక కావడం సంతోషకరమని మంత్రి పేర్కొన్నారు.తాను ఎంపీగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి మందమర్రిలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయించినట్లు తెలిపారు.విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రత,క్రమశిక్షణతో చదివితే తమ లక్ష్యాలను సాధించగలరని అన్నారు.చిన్నతనం నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు.

### రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

చెన్నూర్ నియోజకవర్గంలోని సోమన్‌పల్లిలో 2,500 మంది విద్యార్థులకు వసతి సదుపాయాలతో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.వచ్చే ఏడాదిలో పాఠశాలను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి లక్ష్యాలను సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని మంత్రి సూచించారు.విద్య,వైద్య రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని



తెలిపారు.ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

**•మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలి**
**•నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న పేదల డాక్టర్**
**•అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి మోరే ఐలయ్య డిమాండ్**

హనుమకొండ, నేటిధాత్రి:
దళితులు, మాదిగలు, పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న డా. పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని అంబేడ్కర్ సంఘం జిల్లా కార్యదర్శి మోరే ఐలయ్య డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండలో ఆయన మాట్లాడారు.

### సామాజిక సేవలో ముందంజ

డా. పెరుమాండ్ల రామకృష్ణ ఒకవైపు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే.. మరోవైపు దళితుల హక్కులు, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నారని ఐలయ్య తెలిపారు. మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా మాదిగల హక్కుల కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

### పేదల డాక్టర్‌గా గుర్తింపు

రామకృష్ణ ఆసుపత్రి ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వైద్యుడిగా సామాజిక సేవను కొనసాగిస్తూ పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు.

### మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం

మాదిగ సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యం లభించలేదనే అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. ఉన్నత విద్యావంతుడు, సామాజిక కార్యకర్త, సీనియర్ కాంగ్రెస్ నేతగా ఉన్న డా. రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే మాదిగ, దళిత వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని ఐలయ్య అన్నారు.

### 30 మందికి పైగా ఎమ్మెల్యేల సిఫారసు

రామకృష్ణ సామాజిక సేవను గుర్తించి ఎమ్మెల్సీ పదవికి అవకాశం కల్పించాలని కోరారు. గతంలో ఆయనకు పదవి కోసం 30 మందికి పైగా ఎమ్మెల్యేలు సిఫారసు చేశారని తెలిపారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మాదాసి రాజు, జన్ను చిరంజీవి, చుక్క సాంబయ్య, చుక్క రవి, మేకల మొగిలి, మేకల సాంబయ్య, మేకల శ్రీనివాస్, చుక్క రాజు, చుక్క సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించారన్న ఆరోపణలు

**•ఎన్నికల సంఘానికి రక్షణ కల్పించే సెక్షన్ 16ను పునఃపరిశీలించాలి**
**•కేంద్ర ప్రభుత్వానికి టీపీసీసీ సీనియర్ నేత డా. పెరుమాండ్ల రామకృష్ణ డిమాండ్**

హైదరాబాద్, నేటిధాత్రి:
ఎన్నికల సంఘం అధికారిక విధుల్లో చేపట్టే చర్యలకు సివిల్, క్రిమినల్ చర్యల నుంచి రక్షణ కల్పించే సెక్షన్ 16ను కేంద్ర ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించాలని టీపీసీసీ సీనియర్ నేత డా. పెరుమాండ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. అర్హులైన ఓటర్లహక్కులను పరిరక్షించేందుకు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని కోరారు.

### భారీగా ఓట్లు తొలగించారన్న ఆరోపణ

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించారని రామకృష్ణ ఆరోపించారు. ముసాయిదా జాబితాలో సుమారు 13 కోట్ల ఓట్లు చోటు కోల్పోయాయని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ సంఖ్యకు సంబంధించిన అధికారిక ఎన్నికల సంఘం ధ్రువీకరణను వేరు చేసి పరిశీలించాల్సి ఉంటుంది.

### సెక్షన్ 16పై పునఃపరిశీలన

ఎన్నికల సంఘానికి విస్తృత రక్షణ కల్పించేలా సెక్షన్ 16ను తీసుకురావడం వల్ల అధికారులపై జవాబుదారీతనం తగ్గకూడదని



రామకృష్ణ అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలిచేలా పారదర్శకమైన న్యాయపరమైన పరిశీలనకు అవకాశం ఉండాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత చట్టంలోని సెక్షన్ 16 సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల అధికారిక విధుల్లో చేసిన చర్యలకు సంబంధించి సివిల్, క్రిమినల్ ప్రొసీడింగ్స్‌పై రక్షణ కల్పిస్తోంది.

### సీఈసీని తొలగించాలి

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను వెంటనే తొలగించాలని డా. రామకృష్ణ డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రతపై ప్రజల్లో ఎలాంటి అనుమానాలు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

### రాజ్యాంగం కల్పించిన హక్కును కాపాడాలి

డా. బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రామకృష్ణ అన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెంది

# టీబీ నిర్మూలనకు సమష్టి కృషి చేయాలి

**2030 నాటికి టీబీ రహిత భారత్ సాధనే లక్ష్యం...**

**జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య...**



**మంచిర్యాల,నేటిధాత్రి:** క్షయ వ్యాధి (టీబీ) నిర్మూలనకు అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది,ప్రజలు సమష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.2030 నాటికి దేశాన్ని టీబీ రహిత భారత్‌గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్‌ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి--జిల్లా పంచాయతీ అధికారి కిషన్, ఎన్‌సీసీ కమాండెంట్లతో కలిసి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వార్డు,మండల స్థాయిలో జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్ బృందాలను ఏర్పాటు చేసి ప్రజలకు టీబీపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.జిల్లాలో ఇప్పటికే 15 టీబీ ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించినట్లు వెల్లడించారు.



**265 యాక్టివ్ టీబీ కేసులు....** టీబీ బ్యాక్టీరియా ద్వారా వ్యాపించే అంటువ్యాధి అని, దగ్గు, తుమ్ముల ద్వారా ఇతరులకు సోకే అవకాశం ఉందని తెలిపారు.సాయంత్రం వేళల్లో జ్వరం,ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో 265 యాక్టివ్ టీబీ కేసులు ఉన్నాయని తెలిపారు.టీబీ రోగులకు వైద్య సిబ్బంది ప్రతి నెలా వారి ఇళ్లకు వెళ్లి మందులు అందించడంతో పాటు అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు.నిక్షయ్ పోషణ్ యోజన కింద టీబీ రోగులకు చికిత్స పూర్తయ్యే వరకు నెలకు రూ.1,000 పోషణ భత్యం అందిస్తున్నట్లు తెలిపారు.నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా టీబీ రోగులను దత్తత తీసుకుని పోషకాహారం అందించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. రోగులను దూరంగా ఉంచకుండా వారికి మానసిక ధైర్యం కల్పించాలని,వైద్యుల సూచన మేరకు మందులను క్రమం తప్పకుండా వినియోగించేలా సహకరించాలని అన్నారు.గ్రామస్థాయిలో సర్పంచులు,పంచాయతీ అధికారులు,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేసి టీబీ నిర్మూలనకు కృషి చేయాలని కోరారు.టీబీ నివారణపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు మీడియా సహకారం తీసుకోవాలని తెలిపారు.టీబీకి సంబంధించిన సమాచారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1800-11-6666ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.అనంతరం టీబీ ముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేసి టీబీ నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు,సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.టీబీ నిర్మూలనకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, ఎన్‌సీసీ,మై భారత్ క్యాడెట్లు, వైద్య సిబ్బంది,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టిబి ముక్త్ భారత్‌లో యువతే కీలకం!

**అనుమానితులను గుర్తించి సకాలంలో పరీక్షలు, చికిత్స అందించాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద...**

**టిబి లక్షణాలుంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి: డీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి...**

**నల్లబెల్లి గ్రామానికి టిబి రహిత హోదా.. సర్టిఫికెట్ అందుకున్న సర్పంచ్ జిక్కి అనిత...**

**ప్రతి గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి.**



**వరంగల్, నేటిధాత్రి:** టిబి ముక్త్ భారత్ లక్ష్య సాధనలో యువత, ఎన్‌సీసీ క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు చురుకైన భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. ప్రతి గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు అనుమానిత కేసులను గుర్తించి సకాలంలో పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 'టిబి ముక్త్ భారత్--ఆయుష్మాన్ కోసం జోష్ టీముల' కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.



**రెండు వారాలు దాటితే నిర్లక్ష్యం వద్దు!....** క్షయ వ్యాధి బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి అని, ప్రధానంగా గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని కలెక్టర్ తెలిపారు. రెండు వారాలకు మించి తగ్గని దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, నీరసం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దన్నారు.ఇలాంటి లక్షణాలు ఉన్నవారు సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి కఫ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు ఛాతీ ఎక్స్‌రే తదితర పరీక్షలు నిర్వహించి వ్యాధిని నిర్ధారించాలని తెలిపారు.

**మందులు మధ్యలో ఆపితే ముప్పే!....** డ్రగ్ రెసిస్టెంట్ టిబిపై ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. మందులను సక్రమంగా, నిర్దేశించిన కాలం పాటు తీసుకోకపోతే ఔషధ నిరోధకత ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. టిబి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా అందించే చికిత్సను వైద్యుల సూచనల మేరకు పూర్తిగా తీసుకుంటే వ్యాధి నయం అవుతుందని తెలిపారు.

**గ్రామాల్లో యువతే ముందుండాలి!...** గ్రామీణ ప్రాంతాల్లో టిబిపై అవగాహన కల్పించడంలో జోష్ టీములు, ఎన్‌సీసీ క్యాడెట్లు, యువత కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ అన్నారు. గ్రామాల్లో టిబి స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించి అనుమానిత కేసులను గుర్తించడం, అవసరమైన పరీక్షలు చేయించడం, వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్స అందేలా చూడాలని సూచించారు.సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మై భారత్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, యువత, ప్రభావశీల వ్యక్తుల సహకారంతో ప్రతి గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు.

**చాపలబండకు టిబి రహిత గుర్తింపు...** చాపలబండ గ్రామం టిబి రహిత గ్రామంగా గుర్తింపు పొందింది. గ్రామ సర్పంచ్ ఆలేటి పశును కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీఎంహెచ్‌వో డాక్టర్ బి. రాజా రెడ్డి సన్మానించి టిబి ముక్త్ భారత్ గ్రామ సర్టిఫికెట్ అందజేశారు.

**నల్లబెల్లి గ్రామానికి టిబి రహిత హోదా..సర్టిఫికెట్ అందుకున్న ఎంపీడీవో....** నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత తరపున ఎంపీడీవో వెంకట రమణ టిబి ముక్త్ భారత్ గ్రామ సర్టిఫికెట్ అందుకున్నారు.

**దేశాయిపల్లికి సర్టిఫికెట్...** దేశాయిపల్లి గ్రామం కూడా టిబి రహిత గ్రామంగా గుర్తింపు పొందింది. సర్పంచ్ ఉత్తరేణి భాగ్యలక్ష్మికి కలెక్టర్ సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు.

**చెన్నారం గ్రామానికి టిబి రహిత హోదా...** చెన్నారం గ్రామం టిబి రహిత గ్రామంగా ఎంపికైంది. సర్పంచ్ సింధం లలితకు టిబి ముక్త్ భారత్ గ్రామ సర్టిఫికెట్ అందజేశారు.

**టిబి నిర్మూలనపై అవగాహన ర్యాలీ...** అనంతరం టిబి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి, నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యా రాణి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఐ. ప్రకాష్, డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ సాజిదా అతహరి, డాక్టర్ అరుణ్ జోషి, డిప్యూటీ డెమో ఎస్. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్‌సీసీ క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు, విద్యార్థులు, టిబి విభాగ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



**లోహిత గ్రామానికీ ప్రశంస...** లోహిత గ్రామం టిబి రహిత గ్రామంగా గుర్తింపు పొందింది. సర్పంచ్ బొమ్మ నాగేష్ ను సన్మానించి సర్టిఫికెట్ అందజేశారు.

**కాశిగూడెంకు టిబి రహిత గుర్తింపు...** కాశిగూడెం గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా గుర్తించారు. సర్పంచ్ పటాన్ రాజాక్కు సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు.

# పట్టభద్రుల ఓట్ల నమోదుపై శ్రేణులు దృష్టి పెట్టాలి

**బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి పిలుపు...**



**నర్సంపేట, నేటిధాత్రి:** రానున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేసి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధత సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క పట్టభద్రుడినీ ఓటరుగా నమోదు చేయించేలా నాయకులు, కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. గతంలో ఓటు నమోదు చేసుకున్న వారు కూడా ఈసారి కొత్తగా ఫారం-18 ద్వారా మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా నర్సంపేట మున్సిపాలిటీలోని 30 వార్డులలో ప్రత్యేక దృష్టి సారించి, ఒక్క అర్హుడైన పట్టభద్రుడు కూడా మిగిలిపోకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయాన్నే లక్ష్యంగా చేసుకుని ముందస్తు సన్నాహకాలు పూర్తి చేయాలని కోరారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మునిగాల వెంకట్ రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, నామాల సత్యనారాయణ, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, మండల శ్రీనివాస్, రాయిడి దుష్యంత్ రెడ్డి, బుస కృష్ణంరాజు, దొమ్మటి సంతోష్, నాగిశెట్టి ప్రసాద్, శీలం రాంబాబు, గందె చంద్రమౌళి, వాసం కరుణ, కందికొండ సంధ్య, చింతం విజయరాణి తదితర ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యుత్ పై ట్రూ-అప్ భారాలు వేస్తే ఊరుకోం

**ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి డిమాండ్**



**హైదరాబాద్, నేటిధాత్రి:** విద్యుత్ వినియోగదారులపై 'ట్రూ-అప్' చార్జీల పేరుతో రూ.7,635 కోట్ల భారం వేసేందుకు డిస్కంలు సిద్ధమవ్వడాన్ని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య) - ఎంసిపిఐ(యు) తీవ్రంగా ఖండించింది. బాగ్ లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడారు. విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ)కి డిస్కంలు సమర్పించిన ఈ భారం మోపే ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తిరస్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.వచ్చే నవంబర్ నుంచి యూనిట్‌కు 30 పైసలు, డిసెంబర్ నుంచి 50 పైసల చొప్పున పెంచాలని చూడటం పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే చర్య అని మండిపడ్డారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు, విద్య, వైద్య దోపిడీతో అన్ని వర్గాల ప్రజలు కొనుగోలు శక్తి కోల్పోయి అల్లాడుతున్నారని, ఇలాంటి సమయంలో కరెంట్ చార్జీలు పెంచడం 'మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లే'నని విమర్శించారు. ఒకవైపు కరువు పరిస్థితులు, మరోవైపు కరెంట్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ సంస్థల అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు ప్రజలపై భారాలు మోపడం సరికాదన్నారు. విభిన్న ప్రభుత్వ శాఖల నుంచి రావలసిన వేల కోట్ల బకాయిలు, ముఖ్యంగా నీటిపారుదల శాఖ నుంచి రావాల్సిన రూ.29 వేల కోట్ల బకాయిలను వెంటనే వసూలు చేసి డిస్కంలను కాపాడాలని సూచించారు. వ్యవసాయానికి అంతరాయం లేని ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని, లేనిపక్షంలో ప్రజా సమూహాలు, ప్రజాస్వామ్య శక్తులను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు.

# టీబీ రహితంగా మార్చే లక్ష్యంతో పనిచేయాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** 2030 నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. గురువారం ఐడీఓసీలో జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీబీ రహిత గ్రామ పంచాయతీల సన్మానం, జోష్ బృందాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ముప్పు ఉన్న గ్రామాలను గుర్తించి మొబైల్ ఎక్స్‌రే వాహనాల ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. టీబీ నిర్ధారణ అయిన వారికి నాలుగు నెలల పాటు ఉచిత వైద్యం, మందులు అందిస్తుండగా.. బాధితులతో సన్నిహితంగా ఉండే వారికి వ్యాధి సోకకుండా మూడు నెలల పాటు ముందస్తు రక్షణ మందులు ఉచితంగా ఇస్తున్నట్లు స్పష్టంచేశారు. చికిత్స పూర్తయ్యే వరకు బాధితులకు నెలకు రూ.1,000 చొప్పున పోషణ భత్యం అందిస్తున్నట్లు వెల్లడించారు.గ్రామాల్లో టీబీ కేసులను గుర్తించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం మై భారత్ వాలంటీర్లతో జాయింట్ స్క్వాడ్, జోష్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీబీ లక్షణాలు ఉన్నవారు సమీప ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో ఉచిత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తొలిదశలో గుర్తించి పూర్తి చికిత్స తీసుకుంటే టీబీని నయం చేసుకోవచ్చన్నారు.అనంతరం టీబీ రహిత గ్రామాలుగా ఎంపికైన 12 గ్రామ పంచాయతీల సర్పంచులను శాలువా, ప్రశంసాపత్రాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, వైద్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతలకు నిరసనగా భీమారంలో రైతుల రాస్తారోకో

**అదనంగా 4 గంటల విద్యుత్ సరఫరాకు హామీ.. ఆందోళన విరమించిన రైతులు...**



**మంచిర్యాల, నేటిధాత్రి:** విద్యుత్ కోతలను నిరసిస్తూ చెన్నూర్ నియోజకవర్గంలోని భీమారం మండల కేంద్రంలో రైతులు భారీ ఆందోళన చేపట్టారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చి ఆవడం ఎక్స్ రోడ్డు నుంచి భీమారం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు.అనంతరం డీఈతో ఫోన్‌లో మాట్లాడించి,ప్రస్తుతం సరఫరా చేస్తున్న విద్యుత్‌కు అదనంగా మరో నాలుగు గంటలు విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.దీంతో రైతులు రాస్తారోకోను విరమించారు.రైతుల ఆందోళనకు బీఆర్ఎస్ మద్దతు రైతుల ఆందోళనకు మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ ఆదేశాల మేరకు భీమారం మండల బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు.రైతులతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం తమ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భీమారం మండల బీఆర్ఎస్ నాయకులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబా న్ని పరామర్శించిన చం దుపట్ల కీర్తి రెడ్డి



**శాయంపేట, నేటి ధాత్రి:** శాయంపేట మండలం గట్ల కానీపర్తి గ్రామంలో ఇటీవల పరమపదించిన నాతి కల్ప న కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలు, భూపాలపల్లి నియో జకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదా ర్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు.ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల రమ ణారెడ్డి, గిద్దమారిసురేష్, వనం దేవరాజ్, కొడపాక సంజీవరావు, మై భారత్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

# జీతాలు, బోనస్ చెల్లించాలంటూ జైపూర్ పవర్ ప్లాంట్‌లో కార్మికుల నిరసన

**పవర్‌మేక్ కంపెనీ తీరుపై కార్మికుల ఆగ్రహం...**

**సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్...**



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్‌లో పవర్‌మేక్ కంపెనీ కార్మికుల జీతాలు,బోనస్ చెల్లింపుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ కార్మికులు గురువారం నిరసన సమ్మె చేపట్టారు.ప్రతి నెల 7వ తేదీలోగా జీతాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు వేతనాలు అందకపోవడంతో కార్మికులు ఆందోళనకు దిగారు.

జీతాల చెల్లింపుపై ఇప్పటికే పలుమార్లు కంపెనీ యాజమాన్యాన్ని కోరినా స్పందన లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో నిరసన చేపట్టాల్సి వచ్చిందని కార్మికులు తెలిపారు. వేతనాలు ఆలస్యం కావడంతో కుటుంబ పోషణ, రోజువారీ ఖర్చులు,ఇతర ఆర్థిక అవసరాలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**బోనస్‌పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్....** జీతాలతో పాటు కార్మికులకు చెల్లించాల్సిన బోనస్‌ను కూడా ఇప్పటివరకు ప్రకటించకపోవడంపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బోనస్ చెల్లింపుపై యాజమాన్యం స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు.జీతాలు,బోనస్ విషయంలో సింగరేణి యాజమాన్యం,కాంట్రాక్ట్ సంస్థల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కార్మికుల సమస్యలపై సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి పెండింగ్ జీతాలను తక్షణమే చెల్లించడంతో పాటు బోనస్‌పై స్పష్టత ఇవ్వాలని అన్ని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలను మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.జైపూర్ పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను అధికారులు, సింగరేణి యాజమాన్యం వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కార్మిక సంఘాలు కోరాయి.

# గణపురం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ సంపత్ రావు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం లో పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ సంపత్ రావు జిల్లాలో పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా భూపాలపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ సంపత్ రావు వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం గణపురం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన డీఎస్పీ, శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.





# అందరికీ ఆప్తుడు..




నేటిధాత్రి Exclusive

# బడుగుల బాంధవుడు!

- అన్నా అని గడప తొక్కితే ఆదుకుంటాడు.
- పేదల పెన్నిధిగా సేవ చేస్తుంటాడు.
- ఖైరతాబాద్ లో గోవర్ధనుడు అంటే అందరి వాడు.
- అన్ని పార్టీలకు అజాత శత్రువు గోవర్ధనుడు.
- రాజకీయాలకు అతీతంగా అందరినీ ఆదుకుంటున్నారు.
- అనేక సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటాడు.
- 118 బస్తీలలో పేరున్న నాయకుడు.
- ఏదో ఒక రూపంలో ఆ కుటుంబాలకు అండగా నిలిచిన గోవర్ధనుడు.
- సమాజం లో సామజిక చైతన్యం నింపిన వాడు.
- ఎంతో మంది పేదలకు గూడు కల్పించిన ఉదార వాది పల్లపు గోవర్ధనుడు.

## ఖైరతాబాద్ ఉప ఎన్నికలో ఏ పార్టీ నుంచి టిక్కెట్ ఇచ్చినా అలవోకగా గెలిచే అవకాశం వున్న నాయకుడు.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

**హైదరాబాదద్, నేటిధాత్రి:** పేదలు ఏ కులంలో వున్నా వాళ్లంతా నా కులం. వాళ్లే నా బలం, వాళ్లే నా బలగం. ఆ పేదలే నా ధైర్యం. ఆ పేదలే నా దీరత్వం, నా వీరత్వం. నా పోరాటం. మీ కోసం ఎవరినైనా ఎదరిస్తా! ఎంతకైనా తెగిస్తా! పేదల సంక్షేమం కోసం పాటుపడతా! పేదల కోసం కదలి వస్తా! మనం నైజాం పాలన కింద నిలిగిన వాళ్లం. చెమట కష్టంమీద బతికిన వాళ్లం. ఆంధ్రా నుంచి వచ్చిన నాయకులను ఇంత కాలం నమ్ముకున్నాం. వాళ్లు మనంతో ఊడిగం చేయించుకున్నారు. మనల్ని అక్కడే వదిలేశారు. ఆ నాయకుల ఇంటి ముందు చేతులు కట్టుకొని నిలబడే కాలం వద్దు. మన ఇంటి ముందు మనం నిలబడితే సమస్యలు పరిష్కారం కావాలి. అందు కోసం నేనున్నాను..మీ కోసం పనిచేస్తాను. ఇంత కాలం ఎవరెరో పల్లకి మోశాం..ఇక మన పల్లకి మనమే మోసుకుందాం! మన బస్తీలు మనమే బాగు చేసుకుందాం! మాయ మాటలు చెప్పే నాయకులకు కర్రు కాల్చి వాత పెడదాం...అని ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన పేదల నాయకుడు పల్లపు గోవర్ధన్ చెప్పిన మాటలు. ప్రజలంతా కోరితే ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పల్లపు గోవర్ధన్ చేసిన వ్యాఖ్యలు. వ్యక్తిగా ఎన్ని లక్ష్యాలైనా వుండొచ్చు. ఆశయాలు వుండొచ్చు. కాని ప్రజా సేవ ఆశయంగా బతికేవాళ్లు మన సమాజంలో అతి కొద్ది మంది మాత్రమే వుంటారు. అలాంటి వ్యక్తిత్వాన్ని పునికి పుచ్చుకున్న నాయకుడు, ప్రజా సేవకుడు, పల్లపు గోవర్ధన్. సెంటు సీసాల వాసన తెలిసిన నాయకుడు కాదు. చెమట చుక్కల విలువ తెలిసిన నాయకుడు. కష్టం తెలిసిన నాయకుడు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు. ప్రజల్లో ఒకడిగా వుండే నాయకుడు. ప్రజల కోసమే నిలిచే నాయకుడు. ప్రజలను ప్రేమించే నాయకుడు. ప్రజల బాగోగులు చూసుకునే నాయకుడు. ప్రజలంటే ప్రాణమిచ్చే నాయకుడు. ప్రజల కోసం జీవితం అర్పించిన నాయకుడు. ప్రజల మధ్యే వుండే నాయకుడు. ప్రజల కోసమే పనిచేసే నాయకుడు. ప్రజా నాయకుడిగా జీవితాన్ని గడుపుతున్న సామాజిక సేవకుడు. చెమట చుక్కల నుంచి ఎదిగిన నాయకుడు. చెమట చుక్కలతోనే బతికే వాళ్లకు అండగా నిలిచిన నాయకుడు. వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు. వాళ్ల కోసమే నిరంతరం శ్రమించే నాయకుడు పల్లపు గోవర్ధన్. అందుకే ప్రజలకు ఆయనంటే ఎంతో ఇష్టం. పల్లపు గోవర్ధన్ అంటే ఎంతో గౌరవం. ప్రజలంటే కూడా పల్లపు గోవర్ధన్‌కు అంతే ప్రాణం. అందుకే ఆయన అందరికీ ఆప్తుడయ్యారు. బడుగులకు బాందవుడయ్యారు. అగ్ర కుల పేదలకు కూడా ఆత్మీయుడయ్చారు. పేదల పెన్నిదిగా మారారు. సమస్య ఎక్కడుంటే అక్కడ పల్లపు గోవర్ధన్ వాలిపోతారు. ప్రజల కష్టం తెలుసుకుంటాడు. ప్రజల మేలుకోసం పని చేస్తుంటారు. అది చిన్న సమస్య అయినా పెద్ద సమస్య అయినా సరే పరిష్కారమయ్యే వరకు పని చేస్తారు. ప్రజలకు ఆ సమస్యలనుంచి విముక్తి చేస్తుంటాడు. అదీ పల్లపు గోవర్ధన్ అని అందరి చేత శభాష్ అనిపించుకుంటారు. అంతగా ప్రజల్లో మమేకమైన నాయకుడు ఖైరతాబాద్ నియోజకవర్గంలోనే లేరు. అంతగా ప్రజలను ప్రేమించే నాయకుడు కూడా మరొకరు కనిపించరు. పేదలకోసం ఆయన పడిన శ్రమ మరే నాయకుడు పడలేదు. పేదల జీవితాలను వెలుగులోకి తెచ్చేందుకు పల్లపు గోవర్ధన్ చేసిన కృషి ఇటీవల కాలంలో మరే నాయకుడు చేయలేదు. అన్నా అని గడప తొక్కితే చాలు సమస్య తెలుసుకుంటాడు. ఆ సమస్య తీర్చే వరకు విశ్రమించరు. వాయిదా వేయరు. తలపెట్టిన పని పూర్తి చేయకుండా మరో పని పెట్టుకోరు. అంతటి అంకిత భావం వున్న నాయకుడు ఖైరతాబాద్ నియోజకవర్గంలోనే మరొకరు లేరు. పేదల పెన్నిదిగా ఆయన ఎంతో మందికి ఉపాది కల్పించారు. ఆదుకున్నారు. అది ఎలాంటి సమస్య అయినా సరే తీర్చకుండా వుండలేదు. అందుకే ప్రజల గుండెల్లో పల్లపు గోవర్ధన్ గూడు కట్టుకొని వున్నారు. ఖైరాతాబాద్ నియోకజవర్గంలో పల్లపు గోవర్ధన్ అంటేనే అందరివాడు. ప్రజలందరి మన్నన పొందిన నాయకుడు. రాజకీయంగా అజాత శత్రువు. ఏ పార్టీకి కొమ్ము కాసిన నాయకుడు కాదు. ఏ పార్టీకోసమే పనిచేసే వ్యక్తిత్వం ఆయనది కాదు. పేదల కోసం అన్ని పార్టీల సహకారం కోరుతుంటాడు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. తన సామాజిక సేవా దృక్పధంతో అనేక సేవా కార్యాక్రమాలు నిర్వహించారు. పేదలను ఆడుకునే ప్రయత్నం చేశారు. అది ఆరోగ్యపరంగానైనా, ఆర్ధికపరంగానైనా సరే ఆదుకోవడమే తెలిసిన నాయకుడు పల్లపు గోవర్ధన్. ప్రజలను సమస్యల నుంచి బైట పడేయడమే తెలిసిన సేవకుడు పల్లపు గోవర్ధన్. ఒక్క మాటలో చెప్పాలంటే ఖైరతాబాద్ నియోజకవర్గంలో వున్న 153 బస్తీలలో అందరికంటే ఎక్కువ పేరున్న ఏకైక నాయకుడు పల్లపు గోవర్ధన్. ఏ దో రూపంలో అన్ని బస్తీలలో ఆయా కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలిచిన నాయకుడు పల్లపు గోవర్ధన్. సామాజిక న్యాయం కోసం పాటు పడిన నాయకుడు. ఖైరతాబాద్‌లోని పేదల కోసం అనేక కార్యక్రమాలు చేశారు. ముఖ్యంగా గూడు లేని పేదలెందరికో నీడ కల్పించారు. అలా వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ఎవరి జీవితానికైనా సరే గూడు అనేది ఎంత ముఖ్యమో తెలియంది కాదు. తెలంగాణ పల్లెల నుంచి బతుకు దెరువు కోసం వచ్చి, గూడు లేక నానా యాతన పడుతున్న వారికి నీడను కల్పించిన నాయకుడు పల్లపు గోవర్ధన్. అలా కొన్ని వేల కుటుంబాలకు నీడయ్యారు. ఆ నీడలో పల్లపు గోవర్ధన్‌ను ప్రతి క్షణం ప్రజలు గుర్తు చేసుకుంటారు. పల్లన్నా అని పిలిస్తే చాలు అక్కడికి వచ్చి వాలిపోతాడు. బస్తీలలో వుండే అనేక సమస్యల పరిష్కారం కోసం ఆయన అహర్నిషలు కృషి చేస్తూనే వుంటారు. కాని ఎక్కడా తాను చేసిందిచెప్పుకోరు. వ్యక్తిగా ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు ఇంత వరకు రాజకీయాల వైపు తొంగి చూడలేదు. కాని ఆయన వల్ల మేలు పొందిన వాళ్లంతా ఇప్పుడు గోవర్ధన్ ప్రజా నాయకుడు కావాలని కోరుకుంటున్నారు. ఒక వ్యక్తిగానే ఇంత సేవ చేసిన గోవర్ధన్ నాయకుడై, ప్రజా నాయకుడైతే తమ జీవితాలు పూర్తిగా మారిపోతాయని ఖైరతాబాద్ పేద ప్రజలు కోరుకుంటున్నారు. అందుకే ఆయన ఇటీవల ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అందుకు ప్రజలే పల్లపు గోవర్ధన్‌ను ప్రేరేపించారు. మాకు నాయకుడిగా పల్లపు గోవర్ధన్ కావాలని కోరారు. ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయాలని పల్లపు గోవర్ధన్ మీద జనమే ఒత్తిడి తెచ్చారు. పల్లపు గోవర్ధన్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తే అందరం కలిసి కట్టుగా వుంటామన్నారు. పల్లపు గోవర్ధన్ ఏ పార్టీ నుంచి పోటీ చేసినా, తాము గెలిపించుకుంటామని ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. అంత గొప్పగా ప్రజల గుండెలకు చేరువైన నాయకుడు పల్లపు గోవర్ధన్. పల్లపు గోవర్ధన్ ఇండిపెండెంట్‌గా పోటీ చేసినా గెలిచే సత్తా వున్న నాయకుడు. అయితే ఏ పార్టీ అయినా సరే ఆయనకు టికెట్ ఇస్తే ఖైరతాబాద్ నియోకజక వర్గం నుంచి అలవోకగా గెలుపొందుతారని చెప్పడంలో సందేహం లేదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999